ప్రజాశక్తి

బుధవారం 22 మార్చి 2023 8 పేజీలు




గుంటూరు



పల్నాడు

రాజధానిలో ఇతర ప్రాంతాల వారికి ఇళ్లు

- గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల వాసులకు కేటాయింపు
- గెజిట్ జారీ చేసిన ప్రభుత్వం
- మండిపడుతున్న రైతులు-కోర్టును ఆశ్రయించే యోచన



Registered No. HSE-49/2016

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PUBLISHED BY AUTHORITY

PART I EXTRAORDINARY

No.337 AMARAVATI, TUESDAY, MARCH 21, 2023 G.3702

NOTIFICATIONS BY GOVERNMENT

--x--

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT (APCRDA)

APCRDA - CONFIRMATION OF DRAFT VARIATION TO DETAILED CAPITAL CITY MASTER PLAN, AMARAVATI - KRISHNAYAPALEM VILLAGE, NIDAMARRU VILLAGE AND KURAGALLU VILLAGE IN MANGALAGIRI MANDAL OF GUNTUR DISTRICT AND MANDADAM VILLAGE AND INAVOLU VILLAGE OF THULLURU MANDAL OF GUNTUR DISTRICT, NOTIFIED VIDE ANDHRA PRADESH GAZETTE EXTRAORDINARY NO.1410 dt.28/10/2022 (G-1110).

File No: MAU61-PLG0OTH/20/2022-DP: As per Section - 53(d) of APCRDA Act, 2014, at least five (5) percent of total area pooled under Land Pooling Scheme may be allotted for providing affordable housing for the poor. Government has issued AP Gazette No: 13 dt. 18th Oct, 2022 making certain amendments to the Act wherein the Authority may on a reference from the local body concerned or special officer or person in-charge on behalf of a local body where elected body does not exist or suo moto can propose such modification to the sanctioned Master Plan or Zonal Development Plan as it thinks fit and which in its opinion are necessary.

Later, this Authority has received resolutions from Special Officers of the respective Local bodies for incorporation of R5 – Affordable / EWS Housing

ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఇతర ప్రాంతాలకు చెందిన వారికి రాజధాని గ్రామాల్లో ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ విషయం తెలిసిన రాజధాని గ్రామాల రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. తమ అభిప్రాయాలను పట్టించుకోకుండా రాజధానిలో ఆర్-5 జోన్ ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతున్నారు. రాజధాని మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఇప్పటి వరకు నాలుగు నివాస జోన్లు ఉన్నాయి. ఇంతవరకు ఆర్-1 (ప్రస్తుత గ్రామాల్లోని నివాసాలు), ఆర్-2 (తక్కువ సాంద్రత కలిగిన గృహాలు), ఆర్-3 తక్కువ నుంచి మధ్యస్థాయి సాంద్రత కలిగిన గృహాలు), ఆర్-4 (హైడెన్సిటీ జోన్) పేర్లతో నాలుగు రకాల నివాసజోన్లు గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే రాజధానిలోని కృష్ణాయపాలెం, వెంకటపాలెం, నిడమర్రు, కురగల్లు, మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలోని 967.25 ఎకరాల భూమిని నివాస ప్రాంతాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందులో 900 ఎకరాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సంకల్పించింది. ఈ మేరకు గెజిట్ జారీ చేశారు.

కృష్ణాయపాలెం, నిడమర్రు, కురగల్లు, మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలో దాదాపు 900

2లో

గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులు కేటాయించాలి

మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

8 లో

వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీల భర్తీకి చర్యలు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

5 లో

వార్తలు లోపలి పేజీల్లో



విద్యార్థులకు గుంటూరు కలెక్టరేట్‌లో రాగిజావను అందిస్తున్న కలెక్టర్, జెడ్‌పి చైర్‌పర్సన్, ఎమ్మెల్సీలు

ఇకపై పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ

పంపిణీని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



నరసరావుపేట నుండి వర్చువల్ విధానంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు



నరసరావుపేట ధర్నాలో పాల్గొన్న ఆశ కార్యకర్తలు

సమస్యలపై జిల్లా కేంద్రాల్లో ఆశాల ధర్నా

4, 5 లో



తహశీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం

ప్రజాశక్తి పెదకూరపాడు

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని తహశీల్దార్ క్షమారాణి మంగళవారం ప్రారంభించారు. ప్రతి గ్రామంలోనూ చలివేంద్రాను ఏర్పాటు చేయాలని దాతల కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిర్మలాకృష్ణ, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



లక్ష్యాలను పూర్తి చేయండి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఎఎన్ఎంలు, ఆశాలు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది తమకు నిర్ణయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శోభారాణి కోరారు. మండలంలోని తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం పరిశీలించిన ఆమె సిబ్బందితో సమీక్షించారు. డాక్టర్లు ప్రియాంక, వెలిగొండ రెడ్డి, సూపర్వైజర్ దిలీప్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు పరిశీలన

ప్రజాశక్తి - నాదెండ్ల

నియోజకవర్గంలోని యడ్లపాడు, నాదెండ్ల మండలాల్లోని సొలస, సంకురాత్రిపాడు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న మిర్చి పంటలను జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరాకు రూ.2 లక్షలను రైతులు ఖర్చుచేయగా 10 క్వింటాళు పండిందని, వర్షానికి ఈ పంట దెబ్బతిన్న నేపథ్యంలో ఎకరాకు రూ.లక్ష సాయం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అయితే ఇప్పటికీ మంత్రి, అధికారులెవరూ పంటలను పరిశీలించకపోవడం దారుణమన్నారు. పరిశీలనలో షేక్ సుభాని, జి.వెంకట్రావు, కె.పిచ్చయ్య, ఖాదర్బాషా, ఎం.కోటేశ్వరరావు పాల్గొన్నారు.



అమృత్ సరోవర్ చెరువు పనులను పరిశీలన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం చింతలతండా, సుబ్బారెడ్డిపాలెం, కొత్తూరు గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో భాగంగా చేపట్టిన అమృత్ సరోవర్ చెరువు పనులను ఎంపిడిఒ వి.కోటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎపిఒ నాగశ్రీనివాసరావు, జూనియర్ ఇంజనీరింగ్ వెంకటేశ్వరరావు, ఫిల్డ్ అస్టెంట్ జానునాయక్, టెక్నీకల్ అసిస్టెంట్ లుర్థుబాబు, ఫిల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ, శర్మ నాయక్, రామారావు నాయక్ పాల్గొన్నారు.

దాడి చేసినవారి అరెస్టు కోసం ఆందోళన

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి మండల పరిధిలోని నరకుళ్లపాడుకు చెందిన ఎస్టీ మహిళలను అల్లరి చేశారని అడిగేందుకు వెళ్లిన శ్రీనాథ్, బ్రహ్మయ్యలను అదే గ్రామానికి చెందిన గుంటకర్ల సురేంద్ర గోపి, అతని అనుచరులు దాడి చేసి ఇష్టారాజ్యంగా దూషించారని యానాదుల సంఘం నాయకులు మండిపడ్డారు.. దాడి చేసిన వారిని అరెస్టు చేసి ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ మేరకు పోలీస్స్టేషన్ వద్ద మంగళవారం బైటాయించి ఆందోళన చేపట్టారు. కేసును పక్కదారి పట్టించేలా పోలీసులు వ్యవహరిస్తున్నారని, నిందితులను అరెస్టు చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సంఘం అధ్యక్షులు యాచగిరి మధు అన్నారు.



స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

పని కల్పించమని కోరిన ప్రతి ఉపాధి హామీ కూలికి పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగిందని డ్వామా పిడి వై యుగంధర్ కుమార్ తెలిపారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన 2020 - 21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ విడత ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 270000 పని దినాలు లక్ష్యంగా పెట్టుకోగా రెండు లక్షల 70 వేల పని దినాలు పూర్తి చేశామని అన్నారు. ఆరు కోట్ల రూపాయలతో 6%ఉ%7 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 27 లక్షల పది దినాలు లక్ష్యంగా పెట్టుకోగా 29 లక్షలు పూర్తిచేసి 108% పూర్తి చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 123 కోట్ల రూపాయలు పనులు చేయించగా 62 కోట్ల రూపాయలు వేతనాల కింద చెల్లించామని 48 కోట్లు మెటీరియల్స్ కు వినియోగించినట్లు తెలిపారు. మండలంలో అక్కడక్కడ మొక్కలు చనిపోయాయని మండలంలో నర్సరీ ఏర్పాటు చేశాము కావాల్సిన వారికి అందజేస్తామన్నారు. అమత సరోవర్ పథకం కింద ఐదు చెరువులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారిని విజయలక్ష్మి ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి జడ్పిటిసి మేకతోటి అరుణ ఎంపీడీవో కుసుమ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఇసుక టిప్పర్ సీజ్

ప్రజాశక్తి - తెనాలి

అనధికారికంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ను స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు మంగళవారం సీజ్ చేశారు. డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు .కొల్లిపర మండలం తూములూరు వద్ద మంగళవారం ఎస్ఈబి సీఐ చలం ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. అనధికారికంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ గుర్తించి సీజ్ చేశారు. డ్రైవర్ను అదుపులోకి తీసుకొని టిప్పర్ తో సహా కొల్లిపర పోలీసులకు అప్పగించారు. 25 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

దాడి కేసులో నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి - తెనాలి

దాడి కేసులో ఇరువురు నిందితులను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. రూరల్ గ్రామం కోపల్లెలో ధోని నవీన్ బాబు పై అదే గ్రామానికి చెందిన కందుల వంశీ దేవరపల్లి మహేష్ ఈనెల 23న దాడి చేశారు బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులు ఇరువురిని అరెస్టు చేశారు.

రాజధానిలో ఇతర ప్రాంతాల వారికి ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాలను ఆర్-5 జోన్ పరిధిలోకి తీసుకువస్తూ గతేడాది అక్టోబరులోనే వైసిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజధాని రైతులు హైకోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో ఉండగానే ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం నిర్ణయంపై కొంత కాలంగా వాద ప్రతివాదనలు జరుగుతున్నాయి. గుంటూరు, ఎన్టిఆర్జిల్లాలకు చెందిన 54 వేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే సంబంధితజిల్లాల వారికి స్థలాలు ఇస్తామని వారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆమోదించారు. ప్రజాప్రతినిధులు మీకు రాజధాని గ్రామాల్లో విలువైన ఇళ్ల స్థలంవస్తుందని లబ్ధిదారులకు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు.

అయితే ఇతర ప్రాంతాలకు ఇళ్ల స్థలాల కోసం ఉద్దేశించిన ఉత్తర్వులను రైతులు వ్యతిరేకిస్తున్నారు. జీవోను వ్యతిరేకిస్తూ అప్పట్లో రైతులు తమ అభిప్రాయాలు కూడా తీసుకోవాలని కోర్టును ఆశ్రయించగా గ్రామ సభలు నిర్వహించాలని కోర్టు సూచించింది. కోర్టు సూచనల మేరకు రాజధాని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామసభల్లో ప్రభుత్వ నిర్ణయాన్ని రైతులు వ్యతిరేకించారు. అయినా ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీచేయడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే ప్రాంతీయ సమతుల్యత దెబ్బతింటుందని టిడిపి నాయకులు కోర్టును ఆశ్రయించారని, పేదలకు స్థలాలు ఇవ్వకుండా రాజధాని ఎలా అభివృద్ధి చెందు తుందని అధికారపార్టీ నాయకులు కొంత కాలంగా ప్రశ్నిస్తు న్నారు. పేదలకు స్థలాలు ఇవ్వకుండా టిడిపి అడ్డుకుంటు ందని వైసిపి నాయకులు విమర్శలు చేస్తుండటంతో టిడిపి నాయకులు కొంతకాలంగా ఈ వ్యవహారంపై మౌనం దాల్చారు. రైతులు మాత్రమే పోరాటాన్ని కొనసాగి స్తున్నారు. ప్రభుత్వ గెజిట్ను మరోసారి హైకోర్టులో సవాల్ చేయాలని రాజధాని రైతులు యోచిస్తున్నారు.



సబ్జైలులో జడ్జి పరిశీలన

ప్రజాశక్తి - వినుకొండ : వినుకొండ సబ్ జైలును జూనియర్ సివిల్ జడ్జి ఎ.తౌషిద్ హుస్సేన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఖైదీలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను, ఆరోగ్య పరిస్థితులను, జైలులో అందిస్తున్న భోజన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. జైలులో ఏమైనా ఇబ్బందులుంటే చెప్పాలన్నారు. వైద్యం, భోజనం, తదితర విషయాల గురించి ఖైదీలను వివరాలు అడిగి మెనూనూ పరిశీలించారు. జైల్ నుంచి విడుదలైన తరువాత సత్ప్రవర్తనతో మెలగాలని, నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. వంటగదిని, స్టోర్ రూంని వండిన ఆహారాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని వారికి న్యాయవాదిని నియమిస్తామని, ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే సంప్రదించాలని సూచించారు. అనంతరం జైలు గార్డెన్ను పరిశీలించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అరే సామ్రాజ్యం, కె.చెన్నకేశవరెడ్డి, పి.సైదారావు, కె.భానుతేజ, వై.శ్రీనివాసరావు, రామాంజనేయరెడ్డి, గోపానాయక్, జైలు సూపరింటెండెంట్ మధుసూదన్రావు, కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ఎపిఆర్డిసి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని కెవిఎన్ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజయపురిసౌత్లోని ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో బీ.కామ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎం.శ్రీధర్, ఎంఎస్సీఎస్ ప్రథమ సంవత్సరం విద్యార్థి కె.కార్తీక్ ప్రతిభ కనబరచడంతో నాగార్జున సాగర్ ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల 5 వ స్థానంలో నిలిచింది. విద్యార్థులను ప్రిన్సిపాల్ వైఎన్ఎస్ చౌదరి, అధ్యాపకులు అభినందించారు.



నాటక కళాకారుడు మధుకిరణ్కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్: మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని ధియేటర్లో మంగళవారం ఆరాధన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారుణ్ణి సన్మానించే కార్యక్రమంలో ప్రముఖ సాంఘిక నాటక కళాకారుడు అన్నవరపు మధు కిరణ్ ను పట్టణ టిడిపి మహిళా నాయకులు కె కష్ణవేణి, కె సుజాత, పి శివకుమారి, యం లక్ష్మీ, వై లక్ష్మీ పార్వతి, బి గీతాంజలి, ఎస్ లీలావతి తదితరులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, కనపర్తి మదుకర్ తదితరులు పాల్గున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే గిరిధర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం స్థానిక బృందావన్ గార్డెన్స్లో వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్యేలు ముస్తాఫా, శ్రీదేవి, ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రగిరి ఏసురత్నం, మేయర్ కావటి మనోహర్ నాయుడు, వైసిపి మహిళా నాయకురాలు షేక్ నూరి ఫాతిమా, డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు,షేక్ సజీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు వేడుకలోల పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

స్కూల్ బస్సు ఢీకొని ఇద్దరికీ గాయాలు

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి మండల పరిధిలోని యండ్రాయి సమీపంలో మంగళవారం స్కూల్ బస్సు ఢీకొని కూలి పనుల నిమిత్తం బైక్ పై వెళుతున్న దొప్పల పూడి ఆనంద్, కాకి శ్రీనాథ్‌లు గాయాల పాలయ్యారు. వీరిలో ఒకరిని అమరావతి సిహెచ్ మరొకరిని గుంటూరు జిజిహెచ్ చికిత్స నిమిత్తం తరలించారని ఎస్సై కోటేశ్వరావు తెలిపారు. ప్రమాదానికి గురైన దొప్పల పూడి ఆనంద్ తల్లి ఫిర్యాదు మేరకు అమరావతి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ పన్ను చెల్లించాల్సిందే

బకాయి ఉన్న భవనాలపై చర్యలు తప్పవు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో పన్ను చెల్లింపు దారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ చేకూరి కీర్తి కోరారు. గుంటూరులోని పలు ప్రాంతాల్లో మంగళవారం రాత్రి ఆమె పర్యటించారు. శెలవు దినాల్లో కూడా పన్నుల చెల్లింపునకు కౌంటర్లు తెరిచి ఉంటాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు వడ్డీ మాఫీ వర్తిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏక మొత్తంగా ఆస్తి, ఖాళీ స్థల పన్నులు చెల్లిస్తే, వాటి పై ఉన్న వడ్డీని మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, మరో 10 రోజుల్లో గడువు ముగుస్తుందని ప్రతి ఒక్కరూ నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నును వెంటనే చెల్లించాలని ఆమె కోరారు. కమిషనర్ నేరుగా అరండల్ పేటలో ఆస్తి పన్ను బకాయి ఉన్నకమర్షియల్ సంస్థల వద్దకు వెళ్లి పన్ను వెంటనే చెల్లించాలని కోరారు. ఆస్తి పన్ను వసూళ్లకు అడ్మిన్ తో పాటుగా ప్లానింగ్, ఎమినిటి, శానిటేషన్ కార్యదర్శులు కూడా తప్పనిసరిగా వెళ్ళాలని, సచివాలయం పరిధిలో మార్చి నెలాఖరుకు ప్రతి అసెస్మెంట్ నుండి నూరు శాతం పన్ను వసూళ్లు చేయాలని స్పష్టం చేశారు.పర్యటనలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కష్ణయ్య, అసిస్టెంట్ సిటి ప్లానర్ అజయ్ కుమార్, రెవెన్యూ అధికారులు బాలాజీ బాష, పోలేశ్వరరావు, శానిటరీ సూపర్వైజర్ ఆనందకుమార్, ఆర్.ఐ.లు, ఏ.ఈ.లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి

కుటుంబ కలహాలే కారణమని మృతుని భార్య ఫిర్యాదు

ప్రజాశక్తి - అచ్చంపేట :అచ్చంపేట మండలం చిగురుపాడు గ్రామానికి చెందిన నల్ల మేకల శ్రీను(50) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. మృతుని భార్య వెంకటలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నల్ల మేకల శ్రీను తన పొలంలో కొంతమేర కనకాంబరాలు పూల మొక్కలు వేశాడు. ప్రతిరోజు ఉదయం పొలానికి వెళ్లి పూలు కోసుకొని సమీప గ్రామాల్లో వాటి అమ్ముతుంటాడు. రోజు లాగానే ఉదయం పొలానికి వెళ్ళాడు. కొంతసేపటికి వెంకటలక్ష్మి కూడా పొలానికి వెళ్లడంతో పొలం వద్ద తన భర్త శ్రీను తలకు బలమైన గాయంతో రక్త స్రావంతో పడిపోయి ఉండటంతో కుటుంబ సభ్యుల సాయంతో వైద్యం కోసం గుంటూరు తీసుకు వెళుతుండగా మార్గమధ్యలో శ్రీను మృతి చెందాడు. తన భర్త శ్రీనుకి మరిది సుబ్బారావుకు కొంతకాలంగా పొలం వివాదాలు జరుగుతున్నాయని, ఈ క్రమంలో ఆస్తి విషయం లో తన మరిది సుబ్బారావు గడ్డ పలుగుతో దాడి చేసి హత్య చేశాడంటూ మృతుని భార్య వెంకటలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అచ్చంపేట ఎస్ ఐ కే రవీంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సత్తెనపల్లి వైద్యశాలకు తరలించారు.

విగ్రహ ధ్వంసంపై పోలీసులకు ఫిర్యాదు

వినుకొండ :పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్ల గల అంకాలమ్మ తల్లి ఆలయంలో నవ దేవత విగ్రహాలను గుర్తు తెలియని దుండగులు పాక్షికంగా ధ్వంసం చేసినట్లు దేవస్థానం అధ్యక్షులు నల్లూరి కోటేశ్వరరావు తెలిపారు. విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దేవాదాయ శాఖ అధికారులు వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. సీసీటీవీ పుటేజీల ద్వారా విగ్రహాలను ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపినట్లు వివరించారు.

రిజిస్టర్ దస్తావేజు పోయినది

బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలం బండివారిపాలెం గ్రామానికి చెందిన బండి వాసు తండ్రి వీరయ్య అను వారి పేరుతో నరసరావు పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నందు రిజిస్టర్ కాబడిన నెం 18169/2020 గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు బండివారిపాలెం నుండి సంత మాగులూరు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గ మధ్యమున పోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియ జేయగలరు.

బండి వాసు,తండ్రి వీరయ్య
బండివారిపాలెం
సెల్ నెంబర్ 9986574992

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
E.P. No.51/2019 in OS No. 70/2018

Between :
Sri Tatikonada Lakshmi Narayana ... Plaintiff/DHR
Vs
Sri Kothuri Chandra Sekhar ... Defendant / JDR

To,
రెస్పాండెంట్ / ప్రతివాది :
Sri, Kothuri Chandra Sekhar, S/o Srinivasa Rao, Hindu, aged about 40 years, Business, R/o Door No. 22-8, Tavva Bapanaiah Street, beside Bhaskar Fancy, Chilakaluripet Town & Mandal, Palnadu District (Old Guntur District)

పై నెంబరు E.P. No. 51/2019 in OS No. 70/2019 దావాలో రెస్పాండెంట్ /ప్రతివాది అయిన మీరు పై కోర్టు నుండి అనేక మార్లు నోటీసులు / సమన్లు పంపినను మీకు ముట్టక / మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు దావాలో ఎగ్జిక్యూషన్ పిటీషన్ E.P. No. 51/2019 నందు నోటీసు / సమన్లు నిమిత్తం శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 10-04-2023వ తేదీ అయివున్నది. కావున మీరు పై దావా వాయిదారోజు అనగా ది.10-04-2023న ఉదయం 10-30 గం.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ తరపు లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో పిటీషన్ తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయటమైనది.
వాయిదాతేదీ : 10-04-2023

ఇట్లు
కొడాలి నాగేశ్వరరావు,
వాది/డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.
సెల్ : 98481 69280

IN THE COURT OF THE MACT CUM II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD, TELANGANA
O.P.No. 548 of 2022

Between:
D. Durga .... Petitioner
AND
Gadam Govindaraju & Others .... Respondents

To,
Gadam Govindaraju, S/o. Govindraju, Age. Major, Occ : Ashok Leyland Vehicle Owner, R/o. Avulavaripalem, Kresuru, Guntur Dist.,-522411. A.P. ... R1

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V. Act.

Please take notice that the above O.P. stands posted to **20-04-2023** for you appearance, you are required to appear before Hon'ble court at **10:30** a.m. on the above date either in person or through and advocate, failing which the matter will be decided exparte.

//BY THE ORDER OF THE COURT//
Sd/-
C. SATISH KUMAR REDDY
Advocate
Plot No. 36/1 # 3-125/36, Shanthinagar colony, Uppal, Hyderabad - 500 039.

దావా సమను
OR 5 RULE 20 r/w 1 & 5
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S. No. 50/2021

Between :
Alaparthi Seshagiri Rao ... Plaintiff
Vs
Yellamanda Venkata Sivaji ... Defendant
To : Defendant :-
Yellamanda Venkata Sivaji, S/o Seshagiri Rao, Senior Assistant, D.E.O. Office, Ongole, R/o Door No. 8-1-88, Rajaka Street, Chilakaluripet.

పై నెంబరు దావా నందు శ్రీ పై కోర్టువారి ద్వారా దావా సమను శ్రీ కోర్టువారి ద్వారా, రిజిష్టరు పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు పంపినను మీరు స్వతహాగా తీసుకోనందున అనేక కారణములతో వాపసు పంపినందున, శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము మీకు తెలియజేయునది, పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం 2023వ సం॥ ఏప్రిల్ నెల 20వ తేదీకు వాయిదా వున్నది.కావున మీరు పై కోర్టువారి ఎదుట స్వయముగా గానీ, వకీలుగారి ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్నయెడల మనవి చేసుకొనగలరు. అట్లు లేనియెడల, ఇందు విషయమై మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ 'ప్రకటన' వేయించబడినది)
వాయిదా: 20-04-2023

ఆర్.వెంకటేశ్వరరావు,
ఎ.శివబాబు,
కె.జయకర్,
వాది తరఫు న్యాయవాదులు,
చిలకలూరిపేట.

Court Notice
IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No:348 / 2019

Between:
State Bank of India, RACPC ,Guntur, Rep.by its Manager-Recovery .... Plaintiff
AND
Balijepalli Harika & Others … Defendants
To,
D-1: Balijepalli Harika, D/o.Venkata Vara Prasada Rao,
D-2: Balijepalli Venkata Vara Prasada Rao, S/o.Sri Rama Murthy, Both are R/o.#2-14-14, Narisireddy Colony, Stambalagaruvu, Guntur.
D-3: Sikha Lakshmi Narayana, S/o.Satyanarayana R/o.in the house of Venkayamma, Opp.Appadala Company, Sampath Nagar, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు/ సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 03-04-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:03-04-2023

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్రనగర్, గుంటూరు.
సెల్: 9849084816

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.NO:797/ 2020

Between:
State Bank of India, RACPC , Guntur, Rep.by its Manager-Recovery …Plaintiff
AND
Dachepalli Durga Prasanthi …Defendant
To,
Dachepalli Durga Prasanthi, W/o.Sudha Chandra Sekhar, R/o.Rajiv Gruha Kalpa Apartments Balaji Nagar, A.P.Housing Board, Guntur.

పై నెంబరు దావా లో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు/ సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:13-04-2023 న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:13-04-2023

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.
సెల్: 9849084816

కోర్టు ప్రకటన
మహారాజశ్రీ గుంటూరు 3 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,
O.S.No:1373 /2019

బిట్వీన్:
సిండికేట్ బ్యాంక్,రి.బై ఇట్స్ మేనేజర్, మంగళగిరి రోడ్ బ్రాంచి, గుంటూరు. .....వాది
ఎదిరి
చావలి శివ కుమార్ ..... ప్రతివాది
టు,
చావలి శివ కుమార్, తండ్రి.శ్రీనివాస రావు, R/o. డోర్ నెం:4-15-122/7-1, కొండయ్యకాలనీ, గుంటూరు.

పై నెంబరు దావాని వాది అయిన బ్యాంకు వారు వారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:06-04-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునందు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:06-04-2023

సి.నరేంద్ర బాబు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.
సెల్: 9246485115

టెన్త్ క్లాస్ మరియు ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

దేవరకొండ ప్రవీణ్ కుమార్ అను నేను ద్విచక్ర వాహనంపై 02/02/23న గుంటూరులో ప్రైవేట్ జాబ్ ఇంటర్వ్యూ నిమిత్తం వెళ్లి వస్తుండగా వట్టిచెరుకూరు మండల పరిధిలోని కొర్నెపాడు పుల్లడిగుంట మార్గ మధ్యలో టిఫిన్ చేసి ఇంటికి వెళ్లాను వెంట తీసుకువెళ్లిన ఒరిజినల్ సర్టిఫికెట్లు కొర్నెపాడు పుల్లడుగుంట వద్ద పోయినాయి కాబట్టి విషయాన్ని గమనించి ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ లేదా అడ్రస్ కి తెలపగలరు.

దేవరకొండ ప్రవీణ్ కుమార్ S/o బాబురావు
రాయపాడు గ్రామం, పెదనందిపాడు మండలం
గుంటూరు జిల్లా-522015 ఫోన్ : 8125310089

టెన్త్ క్లాస్ ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

కారుమూరి యేసుబాబు అను నేను ద్విచక్ర వాహనంపై 5-01-2023న గుంటూరులో రికవర్ ఏజెంట్ ఇంటర్వ్యూ నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా వట్టిచెరుకూరు మండల పరిధిలోని 5వ మైలు సమీపంలో ATM వద్దకు వెళ్లి వచ్చే సరికి బండి పై పెట్టిన ఒరిజినల్ సర్టిఫికెట్ బ్యాగ్ పోయినది అక్కడ ఉన్న వారిని విచారించిన బ్యాగ్ దొరక లేదు కాబట్టి విషయాన్ని గమనించి ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ లేదా అడ్రస్ కి తెలపగలరు.

కారుమూరి యేసుబాబు S/o విజయ బాబు
రాయపాడు గ్రామం, పెదనందిపాడు మండలం
గుంటూరు జిల్లా - పిన్ 522015
ఫోన్ : 9550382012

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ- ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. **216/2023/ఇ1** తేది : **20-3-2023**
నిట్ నెం.**74/జి.టి.ఓ./2022-23**

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద మొత్తము 06 పనులకు ఈ దిగువ ఉదహరించిన తేదీల యందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 06 నెం.లు **అంచనా వ్యయము : రూ.49.90 లక్షలు**

పని నెం.01 మరియు 06 లకు :

1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేది : ది.21-03-2023 ఉదయం గం.11.30 ని.ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.24-03-2023 ఉదయం గం.11.00 ని.ల వరకు
3. ప్రైస్‌బిడ్ తెరచు తేది : ది.24-03-2023 మధ్యాహ్నం గం.02.00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు.
మొబైల్ : 9849907303.

ఇట్లు
సం॥ యు.శారదాదేవి
కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE,TENALI
I.A.No.65/2022 in O.S.No.13/2022

Between:
Chigurupati Sripriya ...Plaintiff
And
1.Velaga Sridevi
2.Valiveti Mounika ...Defendants

వాది తరపున దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

టు:
ప్రతివాది నెం.2
వలివేటి మౌనిక, భర్త కృష్ణచైతన్య,
వయస్సు 25 సం॥లు, పెదవడ్లపూడి గ్రామం,
మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనందున యీ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు చేసి వున్నారు. సదరు ఈ నెంబరు దావా నోటీసుకై ది.28-03-2023న వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు స్వయంగా కానీ, లేక ప్లీడరు గారి ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోగలరు. అలా లేని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ పేపరు ద్వారా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది:28-03-2023
తెనాలి,
తేది:20-03-2023

(మద్ది మల్లిఖార్జునరావు)
వాది తరపు న్యాయవాది,
ఫోన్.నెం.9849409141,
తెనాలి.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE,TENALI
O.S.No.13/2022

Between:
Chigurupati Sripriya ...Plaintiff
And
1.Velaga Sridevi
2.Valiveti Mounika ...Defendants

వాది తరపున దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

టు:
ప్రతివాది నెం.2
వలివేటి మౌనిక, భర్త కృష్ణచైతన్య,
వయస్సు 25 సం॥లు, పెదవడ్లపూడి గ్రామం,
మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనందున యీ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు చేసి వున్నారు. సదరు ఈ నెంబరు దావా నోటీసుకై ది.28-03-2023న వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు స్వయంగా కానీ, లేక ప్లీడరు గారి ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోగలరు. అలా లేని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ పేపరు ద్వారా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది:28-03-2023
తెనాలి,
తేది:20-03-2023

(మద్ది మల్లిఖార్జునరావు)
వాది తరపు న్యాయవాది,
ఫోన్.నెం.9849409141,
తెనాలి.

వేధింపులు కాదు.. కనీస వేతనం కావాలి

ఆశా కారకర్తల నిరసన ప్రదర్శన, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా, వినతి

ప్రజాశక్తి - నరసరావుపేట

ఆశా వర్కర్స్ నియామకాల్లో రాజకీయ జోక్యాన్ని పూర్తిగా తొలగించాలని, ప్రభుత్వమే నియామకాలు చేపట్టాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. కనీస వేతనం ఇవ్వాలని, పనిభారాన్ని తగించాలని, ప్రభుత్వ సెలవులు,రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రూపు ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలనూ వర్తింపజేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆశా కార్యర్తలు యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక స్టేషన్ రోడ్డులోని మున్సిపల్ గాంధీ పార్క్‌లో మంగళవారం నిరసన చేపట్టారు. కార్యక్రమానికి యూనియన్ నకరికల్లు మండల అధ్యక్షులు భూలక్ష్మి అధ్యక్షత వహించారు. అనంతరం పార్క్ వద్ద నుంచి పల్నాడు రోడ్డులోని జిల్లా వైద్యాధికారికారి కార్యాలయం వరకూ నిరసన ప్రదర్శన చేశారు. కార్యాలయంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ పల్నాడు ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి మాట్లాడుతూ శానిటేషన్ కమిటీల ద్వారా ఆశ కార్యకర్తల నియామకాలు చేపట్టడం వల్ల రాజకీయ నాయకుల పెత్తనం పెరిగిందని, కష్టపడి పని చేసేవారిని తొలగించి అధికార పార్టీ అనుయాయులను నియమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆశా వర్కర్స్‌ను ప్రతి రోజు విలేజ్ క్లినిక్, సచివాలయంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండాలంటున్నారని, క్లినిక్ శుభ్రం చేయడం, ఓపీ పనులతో పాటు అటెండర్ పనులను సైతం చేయిసున్నారని మండిపడ్డారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ 2002లో ఏర్పడిన ఆశా వ్యవస్థ ఆరంభంలో నెలకు రూ.150 వేతనం ఇచ్చారని, సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాల ద్వారా ప్రస్తుతం రూ.10 వేలకు చేరిందని అన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలి చాలని వేతనాలతో ప్రభుత్వానికి సేవలు చేసిన ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏమి ఇవ్వకుండా ఉట్టి చేతులతో పంపిస్తున్నారని విమర్శించారు. సమస్యలపై జిల్లా కార్యాలయం వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆశాలను ధర్నాకు రాకుండా అడ్డుకోవాలన్న దురుద్దేశ్యంతో పిహెచ్‌సిల్లో సమావేశాలు ఏర్పాటు చేశారని మండిపడ్డారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్ల వద్ద పోలీసులను కాపలా పెట్టారని, వీటన్నింటినీ ఛేదించి కార్యకర్తలు ధర్నాకు తరలివచ్చారని అన్నారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.10 వేలలో విధి నిర్వహణ భాగంలో రూ.5 వేలు అయిపోతున్నాయని, మిగతా రూ.5 వేలతో జీవనం ఎలాగని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాజకీయ వేధింపులు తప్పడం లేదని, వీటిని ఆపకుంటే ఉధృత ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ సిలార్ మసూద్, ఇ.మస్తాన్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్వరరాజు, హుస్సేన్, ఆశా యూనియన్ నాయకులు నీరజ, సత్యవతి, నాగలక్ష్మి, గోవిందమ్మ, నూర్జహా, సమైక్యాంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జిలాని మాలిక్ పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న ఆశా కార్యకర్తలు, నాయకులు



నిరసన ప్రదర్శన చేస్తున్న అశా కార్యకర్తలు




నిరసనలో మాట్లాడుతున్న బి.సూరిబాబు

అంగన్వాడీలపై నిర్బంధానికి నిరసన

ప్రజాశక్తి - అమరావతి

అంగన్వాడీలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ మండల కేంద్రమైన అమరావతిలోని అబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా పాతయాత్ర సందర్భంలో అంగన్వాడీలకు జగన్మోహన్‌రెడ్డి హామీలిచ్చారని గుర్తు చేశారు. వాటి అమలు కోసం ఉద్యమిస్తున్న వారిపై నిర్బంధాలు దారుణమన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలతో ఉద్యమాలను ఆపలేరనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, అంగన్వాడీల డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.మోదీన్‌వలి, ఎన్.వెంకటేశ్వరరాజు, ఎస్కె.రఫీ, ఎం.సుబ్రహ్మణ్యం, నవీన్ కుమార్ పాల్గొన్నారు.


మిర్చి పంటను పరిశీలిస్తున్న వైవి ఆంజనేయులు

రైతు కంట కన్నీరు రాష్ట్రానికి మంచిది కాదు

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రైతు కన్నీరు దేశానికిగాని, రాష్ట్రానికి గాని మంచిది కాదని మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు అన్నారు. మండలంలోని నందిగామలో అకాల వర్షాలకు దెబ్బతిన్న మిర్చి మొక్కజొన్న పంటలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైవీ ఆంజనేయులు మాట్లాడుతూ పంట దెబ్బతిన్న మిర్చి, మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇందుకోసం వ్యవసాయ శాఖాధికారులతో తక్షణమే పంటనష్టం అంచనాలు వేయించాలని డిమాండ్ చేశారు. వర్షాలపై ముందుగానే వాతావరణ శాఖ హెచ్చరించిన ప్రభుత్వం మాత్రం సహాయక చర్యలు చేపట్టలేదని, ప్రధానంగా టార్పాలిన్ పట్టాలు అందించలేని విమర్శించారు. రైతుల పట్ల, వ్యయసాయం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ముందుగానే మేల్కొని ఉంటే పంట నష్టం తగ్గించడానికి అవకాశం ఉండేదని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎ.సాంబయ్య, మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరావు, ఎం.సాంబశివరావు, జి.అప్పారావు, గజానన, రైతులు టి.కోటేశ్వరావు, బి.ప్రకాష్, ఎ.కోటేశ్వరరావు, బి.యేసుపాదం, వై.సాగర్, కె.డేవిడ్, ఎల్.కొండయ్య, పి.సుబ్బారావు, టి.యాకోబు, పి.కోటేశ్వరరావు, ఎం.కోటయ్య, డి.యెవనా పాల్గొన్నారు.

చలోఢిల్లీకి అన్ని రంగాల ప్రజలూ తరలిరావాలి


పిడుగురాళ్లలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని 5వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని రంగాల కార్మికులు, రైతులు, కూలీలు జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏపీ రైతు సంఘం, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను స్థానిక కన్నెగంటి హనుమంత భవనంలో మంగళవారం ఆవిష్కరించారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.గోపాలరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని దెబ్బతీసే విధంగా మూడు నల్ల చట్టాలను తెచ్చిందని, వాటి రద్దు కోసం రైతులు ఢిల్లీ సరిహద్దులు సుదీర్ఘకాలం పోరాటం చేశారని చెప్పారు. ఈ క్రమంలో రైతులకు మోడీ ఇచ్చిన హామీలను ఇప్పటికీ నేరవేర్చలేదని అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలతోపాటు పంట నష్టపోయిన వారికి పరిహారం, నిత్యావసరాల ధరల తగ్గింపు, కనీస వేతనం, లేబర్ కోడ్‌ల రద్దు తదితర అంశాలపై నిర్వహించే చలో ఢిల్లీకి ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు టి.శ్రీనివాసరావు, షేక్ బాబు, రామకృష్ణ, వెంకటకృష్ణ, బి.నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.ప్రసాదరావు, సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. స్థానిక పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. వైసిపి అధికారం చేపట్టిన దగ్గర నుండి భవన నిర్మాణ కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, అధికారంలోకి రాగానే ఇసుక నిషేధం పేరుతో 6 నెలలు పనుల్లేకుండా పోయాయని గుర్తు చేశారు. కరోనా కారణంగా భవన నిర్మాణ కార్మికులు పూర్తిగా చితికిపోయారని, ఇసుకను కిలోల లెక్కన అమ్ముతున్నారని, అధిక ధరల వల్ల నిర్మాణాలు తగ్గిపోవడం కారణంగా పనులు కోల్పోయారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ చట్టాన్ని అటకెక్కించారని, పున:ప్రారంభించాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 5, 6 తేదీల్లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్య ధోరణి కొనసాగిస్తే రాష్ట్రంలోని 30 లక్షల మందికి పైగా భవన నిర్మాణ కుటుంబాలు తగిన గుణపాఠం చెబుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు కె.ఆంజనేయులు పాల్గొన్నారు.


నరసరావుపేటలో మాట్లాడుతున్న నాయకులు


చిలకలూరిపేటలో ప్రచారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 5వ తేదీన నిర్వహించే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో ఆటో ప్రచారం చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం.విల్సన్, ఎస్.లూథర్ ఎస్.బాబు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పుల్లారావు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రజలకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. కొత్త సంవత్సరంలో అందరూ నూతనోత్సాహంతో ఉండాలని ఆకాంక్షించారు.

ఆశా వర్కర్లపై తీవ్రమైన పనిభారం

కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నాలో వై.నేతాజీ - డిఎంఅండ్‌హెచ్‌ఒకు వినతి



ధర్నాలో మాట్లాడుతున్న నేతాజి

ప్రజాశక్తి-గుంటూరు

ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం అరకొరా జీతాలు ఇస్తూ, కనీస సౌకర్యాలు కల్పించకుండా తీవ్రమైన పనిభారం మోపుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి విమర్శించారు. ఆశా వర్కర్లపై పనిభారం తగ్గించాలని, కనీస వేతనం అమలు చేయాలని, తదితర డిమాండ్లపై మంగళవారం కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా చేపట్టారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్‌ఒ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె.జ్యోతి అధ్యక్షతన జరిగిన ధర్నాలో నేతాజీ మాట్లాడుతూ ఆశా వర్కర్ల పైన ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచిన ప్రభుత్వం, ఆశ వర్కర్లను మాత్రం 60 ఏళ్లకే రిటైర్మెంట్ చేస్తూ వట్టి చేతులతో ఇంటికి పంపుతుందన్నారు. రిటైర్మెంట్ అనంతరం గ్రాట్యూటీ, పెన్షన్ కూడా ఇవ్వట్లేదన్నారు. ఆశా వర్కర్లు ఏ రకమైన సెలవులకు నోచుకోవట్లేదని, గర్భవతులైన ఆశ వర్కర్లకు కనీసం మెటర్నిటీ లీవ్ కూడా లేకుండా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఆశ వర్కర్ల కుటుంబ సభ్యులకు ఆ ఉద్యోగం ఇవ్వడానికి కూడా ప్రభుత్వానికి చేతులు రావట్లేదని విమర్శించారు. ఆశ వర్కర్ల పోరాటానికి సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.లక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్ల జాబ్‌చార్ట్‌తో నిమిత్తం లేకుండా అనేక పనులు అప్పగిస్తూ వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే వేతనంలో పెద్ద మొత్తం రికార్డులు కొనుగోలుకు, చార్జీలకు ఖర్చు పెట్టాల్సి వస్తుందని వాపోయారు. అనూహ్యంగా పెరిగిన ధరలతో ప్రస్తుతం ఇస్తున్న రూ.10వేలు కూడా కుటుంబ అవసరాలకు సరిపోవట్లేదని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ లోగా ఇప్పుడు ఇస్తున్న పదివేల రూపాయల వేతనం నెలలో రెండు సార్లు కాకుండా ఒకేసారి చెల్లించాలని కోరారు. ఆశాలు నిర్వహించాల్సిన రికార్డులన్నింటినీ ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ధర్నాకు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, ముఠా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్.కె మస్తాన్ వలి తదితరులు ఆశా వర్కర్స్ పోరాటానికి మద్దతు తెలియజేశారు. ధర్నా అనంతరం ప్రదర్శనగా డి ఎం హెచ్ ఓ కార్యాలయం వరకు వెళ్లి డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రవణ్ బాబుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ధనలక్ష్మి వాణి నాయకత్వం వహించారు.



ఆశాలతో మాట్లాడుతున్న డాక్టర్ శ్రావణ్ బాబు

వైద్యారోగ్యశాఖలో ఖాళీల భర్తీకి చర్యలు

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

వైద్య ఆరోగ్యశాఖ విభాగాలలోని అన్ని ఖాళీలను భర్తీ చేయటానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖపై వైద్యాధికారులతో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సమీక్షించారు. ఈ సమీక్షలో జగనన్న కంటి వెలుగు కార్యక్రమం అమలు, పట్టణ ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణం, ముఖ ఆధారిత హాజరు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, అసంక్రమణ వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహం పరీక్షల నిర్వహణ, గర్భిణీ స్త్రీల ప్రసవ ప్రణాళిక మరియు ఆసుపత్రికి తరలించే కార్యక్రమం, జాతీయ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం అమలు, ఆరోగ్య శ్రీ, కుష్టు నివారణ కార్యక్రమం, క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం, అత్యవసర వాహనాలైన 108 సర్వీసులు, ఫీవర్ సర్వే లపై సమీక్షించి వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ తగు సూచనలు చేశారు. జీజీహెచ్, ఫీవర్ హాస్పిటల్ వైద్య విధాన పరిషత్, ఆరోగ్యశ్రీలలో ఖాళీలను కేటగిరీల వారీగా భర్తీ చేయటానికి డియం అండ్ హెచ్‌ఓ ద్వారా నోట్ ఫైల్‌ను వెంటనే ఆమోదానికి పంపాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. 108 వాహన సేవలు మరింత మెరుగ్గా వుండాలని, కాల్ సెంటర్లలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రజలతో గౌరవ ప్రధంగా ప్రవర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ హనుమంతరావు, జీజీహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తుళ్లూరు : ప్రజావినాశనకర విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 5న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి కోరారు. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం రాజధాని గ్రామం మందడంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఆహార పదార్థాలతో సహా నిత్యవసర సరుకుల ధరలు అపారంగా పెరిగాయని అన్నారు.జీఎస్టీ,చెత్త పన్ను లాంటి కొత్త పన్నుల భారం ప్రజలపై మోపారని దుయ్యబట్టారు.నోట్ల రద్దు, జిఎస్టి విధింపు వల్ల చిన్న పరిశ్రమలు, వ్యాపార సంస్థలు దెబ్బతిని వాటిలో పనిచేసే కార్మికులు వీధిన పడ్డారని చెప్పారు.విద్యుత్ సంస్కరణలతో చార్జీలు భారీగా పెరిగాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వినాశకర విధానాలు అమలు చేయడంలో దూకుడు పెంచిందని, ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే ప్రభుత్వాన్నే మార్చేస్తాం అనే నినాదంతో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగుతున్న మహా ప్రదర్శన, బహిరంగ సభలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రవి కోరారు.



మందడం ప్రచారంలో ఎం.రవి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ఏప్రిల్ 5వ తేదీ రైతు సంఘం, సిఐటియు, కౌలు రైతు సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం నిడమర్రు లో కరపత్ర ప్రచారం నిర్వహించినట్లు సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఏం భాగ్యరాజు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ కేంద్రం అధికారులు వచ్చిన బిజెపి రైతులను భూములకు దూరం చేయడం కోసం నల్ల రైతు చట్టాన్ని తెచ్చిందని ఈ చట్టం ద్వారా రైతులు నష్టపోతారని , రైతులకే కాకుండా కార్మికులకు కూడా హక్కులు లేకుండా చేసేటందుకు కార్మిక చట్టాల సవరణ తీసుకొచ్చారని కార్మికుల నష్టపోతారన్నారు. వ్యవసాయ కార్మికులకు అండగా ఉండే ఉపాధి హామీ పథకాన్ని నిధులు తగ్గించి పని దినాలను తగ్గించే ప్రయత్నం చేస్తుందని దీనిద్వారా వ్యవసాయ కార్మికులు పనులు కోల్పోయే పరిస్థితి రాబోతుందని ఒకపక్క రైతుల్ని వ్యవసాయ కార్మికుల్ని కార్మికుల్ని అందర్నీ ముంచి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే విధంగా బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తుందని రోజురోజుకు నిత్యవసర వస్తువులు ధరలను పెంచుతూ పోతూ ఉందని పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలపై ధరల బారాల మోపుతుందని వీటిని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల మహా ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు కోరారు. మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం సిఐటియు నాయకులు స్థానిక మంగళగిరి రోడ్డులోని, బసవ తారక రామా నగర్‌లో కార్మికులకు, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నగర నాయకులు ఎం.శ్యామల, ధనలక్ష్మి, పాల్గొన్నారు.



గుంటూరులో ప్రచారం నిర్వహిస్తున్న కె.శ్రీనివాసరావు



నిడమర్రులో ప్రచారం నిర్వహిస్తున్న ఎం.భాగ్యరాజు

నాణ్యతకు మారుపేరు శ్రీలలితా కన్‌స్ట్రక్షన్స్

శ్రీలలిత మేనేజింగ్ డైరెక్టర్ కొమ్మాలపాటి ఆదిత్య

ప్రజాశక్తి-గుంటూరు

కష్టమర్ల అభిరుచికి అనుగుణంగా, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో 3బిహెచ్‌కె అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నట్లు శ్రీలలిత కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్మాలపాటి ఆదిత్య తెలిపారు. గుంటూరు నగరంలోని ఇన్నర్ రింగు రోడ్డు, వైఎస్ఆర్ విగ్రహ సెంటర్ వద్ద, ఇందూస్ హార్మోని అపార్ట్‌మెంట్‌ను అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్నట్లు చెప్పారు. నిర్మాణంలో ఇంటీరియర్ డిజైన్లపాటు, డోర్లు దగ్గర నుండి, ప్లంబరింగ్, ఎలక్ట్రిఫికేషన్, ఫ్లోరింగ్ టైల్స్, చక్కటి వాల్ ఫినిషింగ్‌తో అన్ని అంశాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కష్టమర్లకు అందిస్తున్నామన్నారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీపడబోమన్నారు. గతంలో తమ నిర్మాణాలకు కష్టమర్ల నుండి వచ్చిన ఆదరణే అందుకు నిదర్శమని చెప్పారు.

విజ్ఞాన్‌లో అంతర్జాతీయ జల దినోత్సవం



మాట్లాడుతున్న శ్రీధర్

ప్రజాశక్తి-గుంటూరు: కంటికి కనిపించని భూగర్భ జలాన్ని పది కాలాలపాటు కాపాడుకుంటేనే మానవ జాతికి భవిష్యత్ ఉంటుందని హైదరాబాద్ లోని సీఎస్ఐఆర్ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్.శ్రీధర్ పేర్కొన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ ఫోరమ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ డిపార్ట్‌మెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ వాటర్‌డేను పురస్కరించుకుని 'వాటర్ ప్యూరిఫికేషన్ అండ్ వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ త్రూ ఇన్నోవేటివ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' అనే అంశంపై జాతీయస్థాయి సింపోసిజమ్ ఉపన్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత నీటి లభ్యత, వర్షపాతాల పరిస్థితులనుబట్టి చూస్తే భవిష్యత్‌లో తీవ్ర కొరత ఎదురు కావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. భూగర్భం నుంచి తీసుకునే నీటికి రెట్టింపు జలాన్ని నేలలోకి ఇంకించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

13వ రోజుకు కాంగ్రెస్ పాదయాత్ర



ప్రజాశక్తి - మంగళగిరి

భారత్ జోడో పాదయాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ, మంగళగిరి టౌన్ 10 వార్డులో నియోజకవర్గ ఇన్చార్జి షేక్ సలీమ్ ఆధ్వర్యంలో పాదయాత్ర మంగళవారం రత్నాల చెఱువు, శ్రామిక నగర్, సుందరయ్య నగర్, లక్ష్మీనరసింహకాలనీ, రాజీవ్ గహకల్ప, ఉద్యో కాలనీ, మన్నెం వారి బజారు, పార్కు రోడ్, పోస్టాఫీసు బజారు వరకు కొనసాగినది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేమినిశెట్టి హనుమంతరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యేలు, తాడేపల్లి మండల అధ్యక్షులు పఠాన్ సుభాని, బిసి సెల్ నియోజకవర్గ ఇన్చార్జి దేశబోయిన శ్రీనివాసరావు, నాయకులు గోలి సాంబశివరావు పాల్గొన్నారు.

దేవాలయంలో అన్నదానం



అన్నదానంలో మేయర్, తులసీ ధర్మచరణ్

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక గోరంట్ల గ్రామంలోని పోలేరమ్మతల్లి దేవస్థానంలో మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసిన సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ ప్రారంభించారు. దేవాలయాల అభివృద్ధికి వేణుగోపాల్ చేస్తున్న కృషిని వారు అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యర్రంశెట్టి పద్మ, దాసరి లక్ష్మీదుర్గ, యర్రంశెట్టి సూరి, బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయవాది ఏడుకొండలు

ప్రతి నీటిబొట్టునూ సంరక్షించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పట్టణంలోని 13 ,14 సచివాలయాల్లో అంతర్జాతీయ జలదినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార కమిటీ సభ్యులు, న్యాయవాది ఇ.ఏడుకొండలు మాట్లాడుతూ జీవకోటికి నీరే ఆధారమని, నీటిని సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. నీటిని వృథా కాకుండా వాడాలని, ప్రతి నీటిబోట్టునూ కాపాడుకోవాలని అన్నారు. నీటి కాలుష్య నివారణకు ప్రతిక్కరూ కృషి చేయాలని, దీనిపై సచివాలయ సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాస్, వాలంటీర్ సుభాని, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



వేడుకల్లో వైవి ఆంజనేయులు, చిన్నారులు, నాయకులు

ఘనంగా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగశారం నిర్వహించారు. చిన్న పిల్లల సమక్షంలో వారితోనే కేక్‌ను కట్ చేయించి దేవాన్ష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైవీ ఆంజనేయులు మాట్లాడుతూ మంచి నడవడికతో విద్యా బుద్ధులు నేర్చుకొని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఇప్పటికే వైవి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భవన్ వద్ద నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో అన్నదానం చేశారు.



సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కారెంపూడి

మండల కేంద్రమైన కారంపూడిలోని ఎస్సీ కాలనీలో రూ.5 లక్షల జెడ్‌పి నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి జెడ్‌పిటిసి షేక్ షఫీ, ఎంపిపి ఎం.శారదశ్రీనివాసరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎ.ఏసోబు, సర్పంచ్ ఆర్.ప్రమీలభాయి తేజానాయక్, పల్నాడు జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అక్బర్ జానీబాషా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఇకపై పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ

పంపిణీని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



చిలకలూరిపేట

ప్రజాశక్తి - నరసరావుపేట

జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారాన్ని చేర్చి విద్యార్థులకు అందించడంలో భాగంగా ఇకపై ప్రతిరోజూ ఉదయంపూట అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావను అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండి సిఎం జగన్మోహన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. పల్నాడు జిల్లాలోని కార్యక్రమాన్ని జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ బాలికొన్నత పాఠశాలలో నిర్వహించారు. జిల్లాకలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్ఒ వినాయకం, డిఇఒ శామ్యూల్, పీడీ డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, ఎంఇఒ జ్యోతి కిరణ్, హెచ్‌ఎం సులేఖ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక కృష్ణారెడ్డి డొంకలోని గల డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో రాగిజావ పంపిణీని 7వ వార్డు కౌన్సిలర్ పార్వతిదేవి మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం పూట రాగి జావ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇకపై విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రతినెలా రక్త పరీక్షలు చేయించి ఐరన్ మాత్రలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎ.నీలిమ, టి.కుమారి, వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ కామేశ్వరరావు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా రాగిజావ పంపిణీ కార్యక్రమంలో ఇప్పటికే రెండుసార్లు వాయిదా పండింది. గ్లాసులు విద్యార్థులే ఇళ్లవద్ద నుండి తెచ్చుకోవాల్సి రావాడం ఇబ్బందిగా ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని హనుమాన్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ పంపిణీని ఎంఇఒ జఫ్రుల్లా ప్రారంభించారు. 29వ వార్డు కౌన్సిలర్ మల్లికా బేగం పీఎస్ ఖాన్, షకీలా, కిన్నెర కళ్యాణ్, నాగూర్ వలి, తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ రాజేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావ పంపిణీ చేశారు. బుచ్చిపాపన్నపాలెం జెడ్‌పి పాఠశాలలో పంపిణీని మాజీ సర్పంచ్ గజ్జల ముసలారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు షేక్ మొహిద్దీన్ సాహెబ్, జి.అమరనాథ్, కోటేశ్వరమ్మ, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్లు టి.రామిరెడ్డి, ఎస్.హుస్సేనయ్య పాల్గొన్నారు.



పెదకూరపాడు

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీని ఎంపిపి మీరయ్య ప్రారంభించారు. రక్తహీనత నివారణకు, కాల్షియంను, ఐరన్ పెరగడానికి ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రతిఒక్క విద్యార్థి పాఠశాలకు వచ్చినవెంటనే రాగిజావను తాగాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ ఏకుల ప్రసాదరావు, వైసిపి నాయకులు ఎ.అప్పారావు, హెచ్‌ఎం జి.వీరాంజనేయరావు, పిఇటిలు పి.శరత్‌బాబు, ఆర్.సాంబశివరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నూజెండ్ల

స్థానిక జెడ్‌పి పాఠశాలలో పంపిణీని ఎంపిపి ఎం.జయరాంరెడ్డి ప్రారంభించారు. హెచ్‌ఎం అన్నపూర్ణమ్మ, పిఎంసి చైర్మన్ వి.ప్రసాద్, వైసిపి నాయకులు జి.నాగార్జునరెడ్డి, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, సుభాష్ చంద్రారెడ్డి, లచ్చా నాయక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



నూజెండ్ల



రొంపిచర్ల



వినుకొండ

వలసెళ్లి వచ్చిన కూలీలకు వేదన

- కూలి డబ్బులు అయిపోయేదాక నిర్బంధించిన భూ యజమానులు
- ఆపై దాడి, ఖాళీ ప్రామిసరీ నోట్లపై సంతకాలు
- సొంతూరొచ్చిన పనులు దొరక్క పస్తులు
- గొట్టిపాడు ఎస్సీ కాలనీవాసుల దుస్థితి

ప్రజాశక్తి - చిలకలూరిపేట



బాధితులకు సాయం అందిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

ఉన్నవూళ్లో పనులు దొరక్క పొట్టకూటి కోసం పొరుగూరు వెళ్లిన వలస కూలీలకు చేదు అనుభవం ఎదురైంది. మరోకరి పొలంలో పని కోసం మాట సాయం చేయడమే వారి నేరమైంది. వేరేవాళ్లు పని పూర్తి చేయలేదంటూ యజమానులు వీరిపై దాడి చేయడంతోపాటు ఉట్టి చేతుల్తో పంపించారు. సొంతూరుకు వచ్చిన కూలీలకు ఇక్కడా పనులు దొరక్క నానా అవస్థలు పడుతున్నారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనపై బాధితుల వివరాల ప్రకారం..

మండలంలోని గొట్టిపాడుకు చెందిన ఎస్సీ సామాజిక తరగతికి చెందిన 25 మంది ప్రతిఏడాది మాదిరే ఈ ఏడాదీ సంక్రాంతి తర్వాత ప్రకాశం జిల్లా కొడేపి మండలంలోని నేతివానిపాలెంలో పొగాకు బేరన్లలో పనులకు వలసెళ్లారు. అయితే తమకూ కొంతమంది కూలీలు అవసరమని ముఠా మేస్త్రి అయిన నాగండ్ల చంటిని అదే గ్రామానికి చెందిన నేతి పెద్ద బాలయ్య, నేతి చిన బాలయ్య, అంకమ్మ, కోటయ్య సంప్రదించారు. దీంతో పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం లగడపాడుకు చెందిన శిఖ చిన్నను చంటి సంప్రదించి విషయం చెప్పగా ఆయన పెద్ద రైతులతో మాట్లాడుకుని కొంతమంది కూలీలతో నేతివానిపాలేనికి వచ్చారు. అయితే అనుకున్నంత మంది రాలేదని వారితో వాగ్వాదానికి దిగడంతోపాటు మేస్త్రి చిన్నను కొట్టడంతో ముఠా సభ్యులంతా భయపడి రాత్రికి రాత్రే వెళ్లిపోయారు. మరోవైపు చంటి ముఠా ఒప్పందం ప్రకారం పనిని 50 రోజుల్లో పూర్తి చేసుకుని మరో ప్రాంతానికి పనికి వెళ్తుండగా గతంలో వీరితో మాట్లాడి కూలీలను తెప్పించుకున్న యజమానులైన పెదబాలయ్య, చిన్న బాలయ్య, అంకమ్మ, కోటయ్య అడ్డుకున్నారు. మీరు చెప్పిన వారు పని పూర్తి చేయకుండా వెళ్లారని, దానికి మీరే బాధ్యత వహించాలంటూ పశువుల కొట్టంలో కట్టేసి కొట్టారు. పైగా 8 మందిని గతనెల 25న కొండేపి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి సిఐ సమక్షంలోనే నానా దుర్భాషలాడారు. పని పూర్తి కానందున ఆ నష్టం తాలూకు రూ.5 లక్షలను చెల్లించాలని బెదిరించారు. ముగ్గురితో ఖాళీ ప్రామిసరీ నోట్లపై సంతకాలూ తీసుకున్నారు.

ఈ నేపథ్యంలో 10 రోజుల కిందట గ్రామానికి తిరిగొచ్చిన వీరు చేతిలో చిల్లిగవ్వ లేక, చేసుకోవడానికి పనులు దొరక్క తిండికే అల్లాడుతున్నారు. తాము నేతివానిపాలెంలో పని చేసిన డబ్బు కొంత ఉన్నా యజమానులు కొద్దిరోజులు పనులకు వెళ్లనీయకుండా నిర్బంధించడంతో అక్కడే అయిపోయాని, ఖాళీ చేతులతో వచ్చిన తమకు ఇక్కడ పని దొరకడం లేదని వాపోతున్నారు. పైగా ఖాళీ నోట్లపై సంతకాలు చేయించకున్న వారు డబ్బుల కోసం వేధిస్తారేమోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. పలువురు అనారోగ్యం బారిన పడ్డారు. ప్రెస్‌క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట సభ్యులకు ఇది తెలిసి బాధితులను మంగళవారం పరామర్శించారు. 10 మందికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున రూ.10 వేలను అందించారు.

అరవిందలో నేడు ఉగాది బాలోత్సం

ప్రజాశక్తి-తాడేపల్లి :కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్టుమెంట్స్ అసోసియేషన్ తాడేపల్లి (క్యాట్), మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో నేడు కుంచనపల్లి అరవింద హైస్కూల్లో జరుగుతున్న బాలోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, కార్యదర్శి టి.శ్రీలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. హైస్కూల్లో ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలు అకడమిక్ పోటీలకు వీలుగా అన్ని తరగతి గదుల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఉగాది పండుగ ఉట్టి పడేలా హైస్కూల్ ప్రధాన ద్వారం వద్ద అరటిచెట్టు, మామిడి తోరణాలు, విజయవాడ గుంటూరు సర్వీసు రోడ్డులో బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగే బహుమతి ప్రదానోత్సవ సభకు క్యాట్ అధ్యక్షులు జిఎస్ఆర్ మోహనరావు అధ్యక్షత వహిస్తారని చెప్పారు. ఈ సభలో ఐఎఎస్ రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ వి.ఉషారాణి, పర్యావరణ వేత్త డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, ఆంధ్ర నాటక కళా సమితి అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, అమరావతి బాలోత్సవం కార్యదర్శి పి.మురళీకృష్ణ, ఎంటి బాలోత్సవం అధ్యక్షులు వివి ప్రసాద్, అరవింద ప్రిన్సిపల్ ఇంద్రాణి పాల్గొంటారని తెలిపారు.

పోస్టర్ ఫ్రీ, ఫ్లెక్సీ రహిత నగరంగా మార్చాలి

కమిషనర్ యు.శారదాదేవి

ప్రజాశక్తి - మంగళగిరి

పోస్టర్ ఫ్రీ, ఫ్లెక్సీ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరం కమిషనర్ యు.శారదాదేవి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో రోడ్లకు అడ్డంగా అనధికార బ్యానర్లు, పబ్లిక్ డివైడర్లు, ప్రైవేటు గోడలపై పోస్టర్లు అంటించడం నేరమన్నారు. నగరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, విద్య, వైద్య, దేవాలయాలు, బ్యాంకులు, వసతి గృహాల (హాస్టల్స్) గోడలు, ట్రాఫిక్ డివైడర్స్, బ్రిడ్జి గోడలపై సినీ తదితర ప్రకటనలను యధేచ్చగా అంటిస్తూ ఆయా ఆస్తులకు అందవిహీనంగా మారుస్తూ పబ్లిక్ న్యూసెన్స్ కు పాల్పడటం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ వారిచే అనుమతించబడి పన్ను చెల్లించిన హోర్డింగులకే పోస్టర్లు పరిమితం కావాలన్నారు. నగరపాలక సంస్థచే అనుమతించబడిన ప్రకటనలను మాత్రమే ముద్రణాలయాలు (వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు తయారీ కార్యాలయాలు) ముద్రించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గోడల వికృతీకరణ (నిరోధక) అశ్లీల అభ్యంతరకర పోస్టర్ల (నిషేధిక) చట్టం -1997 ప్రకారం పోస్టర్లు అంటించడం వాల్ పెయింట్స్ గోడలపై వ్రాయటం నిషేధమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రకటన రూల్స్ 1967ను అనుసరించి ప్రింటింగ్ చేయబడు ప్రకటనలను విధిగా నగరపాలక సంస్థ అనుమతి పొందాలన్నారు. నగరపాలక సంస్థ అనుమతించబడని ప్రకటనలను ముద్రించటం చట్ట విరుద్ధమన్నారు. కావున మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో అనుమతి లేకుండా ఎట్టి పోస్టర్ల ముద్రణ, రోడ్లకు అడ్డంగా సెంట్రల్ డివైడర్లు లో బ్యానర్లు కట్టుట, వాల్ పోస్టర్లు అంటించుట నిషేధమన్నారు. కావున అట్టి చర్యలు చేపట్ట రాదని సినిమా థియేటర్ల యాజమాన్యాలకు, విద్యా ఇతర వ్యాపార సంస్థల, మత సంస్థల యాజమాన్యాలకు తెలియజేయడమైనదన్నారు. లేనియెడల సదరు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గోడల వికతికరణ (నిరోధక) అశ్లీల అభ్యంతరకర పోస్టర్ల (నిషేధక) చట్టం 1997 ప్రకారం బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కావున నగర ప్రజలు వివిధ సంస్థలు నగరపాలక సంస్థకు సుందరీకరణ కు సహకరించాలని కమిషనర్ శారదాదేవి విజ్ఞప్తి చేశారు.

మాజీ సైనికుల ఆరోగ్యం కోసం కృషి

బ్రిగేడియర్ సోమశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు



ఫార్మసీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సోమశేఖర్

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు 30 వేల మంది ఆరోగ్యం, వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటున్నట్లు ఆంధ్ర, తెలంగాణ ప్రాంత స్టేషన్ కమాండర్, సేనా మెడల్ బ్రిగేడియర్ కె.సోమశేఖర్ పేర్కొన్నారు. స్థానిక శ్యామల నగర్ మాజీ సైనికుల ఆరోగ్య కేంద్రానికి అనుబంధంగా నూతనంగా నిర్మించిన ఫార్మసీ కేంద్రం, ఫిజియోథెరపీ, సందర్శకులు వేచి ఉండే భవనాలను ప్రారంభించి, మాజీ వికలాంగ సిపాయి శ్రీనివాస్‌కు అసోసియేట్ అసోసియేటెడ్ ఆటో సర్వీసెస్ వారు వితరణ చేసిన మూడు చక్రాల వాహనాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన మాజీ సైనికులు, వారి కుటుంబసభ్యుల ఆత్మీయ సమావేశంలో బ్రిగేడియర్ సోమశేఖర్ మాట్లాడుతూ 2004లో నెలకొల్పిన జిల్లా మాజీ సైనికుల ఆరోగ్య కేంద్రానికి కావలసిన క్లినికల్ సేవలలో అధునాతన వైద్య సదుపాయాలు, పరికరాలతో విస్తరణ చేయబోతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ విశ్రాంత డైరెక్టర్ వెంకటరెడ్డి, హవల్దార్ టీ పోతురాజు, ఆరోగ్య కేంద్రం పాలనాధికారి కల్నల్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు




కుట్టుమిషన్ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లి అంజయ్య కొట్టు సమీపంలోని శ్రీశక్తి కుట్టుమిషన్ శిక్షణా కేంద్రంలో పలువురు మహిళలు శిక్షణ పొందుతున్నారు. స్వయం ఉపాధి పొందడానికి వీలుగా మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలుగు మహిళ నాయకులు అన్నె కుసుమ తెలిపారు. ఇప్పటికే శిక్షణా కేంద్రంలో 60 మంది శిక్షణ తీసుకున్నట్లు తెలిపారు.



తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లి పట్టణంలోని నులకపేట ప్రాంతంలో చిరువ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్న ఐదుగురు పేదలకు మంగళవారం వైసిపి నాయకులు తోపుడుబండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజు, ఎం.వెంకటేశ్వరరావు, కిషోర్, మహేష్, ఎస్‌కె సుబానీ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో రాగి జావ పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు,విలేకర్లు



తెనాలిలో విద్యార్థికి రాగిజావను తాగిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు జగనన్న గోరుముద్దలో రాగి జావను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1094 పాఠశాలల్లో 1,17,560 మంది విద్యార్దులకు రాగిజావ అందిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి రాగి జావ అందించే కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించే కార్యక్రమంలో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, మురుగుడు హనుమంతరావు, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ యం.పురుషోత్తం, ఏ.పి ఎన్‌ఆర్‌ఈడీసీ డైరెక్టర్ కే.చిన్నప్పరెడ్డి, స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్.అబీదా బేగం, నగర డిప్యూటీ మేయర్ షేక్.సజీలాతో కలసి పాల్గొన్నారు. కార్యక్రమంలో డిఈఓ శైలజ, సివిల్ సప్లయిస్ జనరల్ మేనేజర్ జి. లక్ష్మీ, యంఈఓ ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.తెనాలిలో కొత్తపేట ఎస్ఆర్ఎస్ఎం బాలుర పాఠశాలలో గోరుముద్ద పథకం ఏర్పాటు చేసిన రాగిజావను విద్యార్థులకు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అందజేశారు. మంగళగిరిలో ఎంటిఎంసి పరిధిలోని వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూలులో విద్యార్థులకు రాగిజావను ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అందజేశారు. మంగళగిరి మండల విద్యాశాఖ అధికారి జి.సత్యనారాయణ మాట్లాడుతూ వారంలో మూడు రోజులు మంగళ, గురు, శనివారం ప్రతి విదార్థికి 150 ఎంఎల్ పరిమాణం కలిగిన రాగి జావను పంపిణీ చేస్తామన్నారు. దుగ్గిరాల జడ్‌పి హైస్కూలులో రాగిజావ పంపిణీ ఎంఇఒ కాజ శ్రీనివాసరావు, ఎంపిపి సంతోషరూర ప్రారంభించారు. మేడికొండూరులో పేరేచర్ల లక్ష్మీ నరసింహా కాలనీలోని ఎంపియుపి స్కూలులో ఎంపిపి స్వప్న రాజేష్ రాగిజావ పంపిణీ చేశారు. పెదనందిపాడు జడ్‌పి హైస్కూలులో రాగిజావను జడ్‌పిటిసి కె అన్నపూర్ణ ప్రారంభించారు. ఫిరంగిపురంలో ఎంపిపి షేక్ నర్గీస్ రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం జడ్‌పి హైస్కూలులో వైసిపి నాయకులు పంపిణీ చేశారు. తుళ్లూరు మండలంలో రాయపూడి, నెక్కల్లు ఎంపిపి విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు.

నీటి సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారధి ఆదేశాల మేరకు మంగళవారం వరల్డ్ వాటర్ డే దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవాసదన్ కార్యదర్శి కె.రత్నకుమార్ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు నీటి సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కె.రత్నకుమార్ మాట్లాడుతూ నీటి సంరక్షణ మన దైనందిన జీవితంలో భాగం కావాలని, ప్రతి పౌరుడు తమవంతు బాధ్యతగా నీటి పొదుపు, నీటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. సభలో నీటిపారుదల శాఖ డిఇ ఆదిశేషయ్య, పొల్యూషన్ కంట్రోల్ డిపార్ట్మెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ శ్రీనివాస రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఇళ్ల మధు బాబు పాల్గొన్నారు.

నేడు దీర్ఘాయువు ఆయుర్వేద ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి:తాడేపల్లి పట్టణంలోని విజయకీలాద్రి దిగువున దీర్ఘాయువు ఆయుర్వేద నూతన ఆసుపత్రిని బుధవారం ప్రారంభిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు వెంకటాచార్యులు ఓ ప్రకటనలో తెలిపారు. త్రిదండి చినజీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా ఉగాది పంచాంగ శ్రవణం ఉంటుందని చెప్పారు.



200 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సలాం సెంటర్‌లో వైసిపి ఆధ్వర్యంలో విజయవాడ విజిఆర్ డయాబెటిక్ సూపర్ స్పెషాలిటీ, ఇన్‌విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. బిపి, షుగర్, కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలసోమిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజు, ఫాస్టర్ రవికుమార్, ఎం.ప్రకాష్, డి.అంబారావు, బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉసిగొల్పడం సరికాదు : ఆలపాటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్పీకర్ సమక్షంలో దళిత శాసనసభ్యుడు డోలా బాల వీరాంజనేయ స్వామిపై దాడి జరిగినా ప్రభుత్వం తమపై ఎదురుదాడి చేస్తుందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం గుంటూరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యేపై దాడిన ఖండించాల్సిన సిఎం జగన్ వైసిపి ఎమ్మెల్యేలను తమపార్టీ సభ్యులపై ఉసిగొల్పడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు చేయని అవినీతిని చేశాడని ప్రజల్ని నమ్మించడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పై సిఎం జగన్ 8సార్లు సమీక్షలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రైతాంగం పంటలు నష్టపోయి, అకాల వర్షాలధాటికి సర్వంకోల్పోతే, అసెంబ్లీలో ఒక్కనిమిషం కూడా ముఖ్యమంత్రి అన్నదాతల వెతలపై మాట్లాడ లేదన్నారు. ఎరువులు దొరక్క అవస్థలుపడుతున్న రైతులకష్టాలు ముఖ్యమంత్రికి కనిపించలేదన్నారు. రైతుభరోసా కేంద్రాలతోనే అంతా అయిపోతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పడం పచ్చిఅబద్ధం అన్నారు. టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యారావు మాట్లాడుతూ స్పీకర్ తమ్మినేని సీతారాం అసమర్థుడుని అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేలు దాడులు చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు.



చంద్రబాబుపై కేసు నమోదు చేయండి

నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అసెంబ్లీలో ఎస్సీ ఎమ్మెల్యేలపై దాడికి పురికొల్పిన టిడిపి అధినేత చంద్రబాబుపై కేసు నమోదు చేయాలని నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంపై చర్చను పక్కదారి పట్టించేందుకు ఇంతటి నీచానికి దిగజారిన చంద్రబాబుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి ఉంటుం దని ఆయన హెచ్చరించారు. లాడ్జి సెంటర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం దళిత, బహుజన సంఘాలు ధర్నా చేశాయి. పరిశపోగు శ్రీనివాసరావు మాట్లాడుతూ, చంద్రబాబుకు ఎస్సీలంటే ఎప్పుడూ చిన్న చూపేనని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పల్లపు మహేష్‌బాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ నేత సోమి కమల్, మాల మహానాడు నేతలు స్టాలిన్, పిల్లి మేరి తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

పరిశీలనకు ఎమ్మెల్యేల దాడి కేసు

ప్రజాశక్తి - తుళ్లూరు : సోమవారం శాసన సభలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొందరు తమపై దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించారని టిడిపి ఎమ్మెల్యేలు తుళ్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. టిడిపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి తన సహచరులు, పార్టీ నాయకులతో వచ్చి శాసన సభలో తనపై,తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే బెండలం అశోక్ పైన కొందరు ఎమ్మెల్యేలు దాడి చేశారని, అసభ్య పదజాలంతో దూషించారని,బెదిరించారని సోమ వారం రాత్రి ఫిర్యాదు చేశారని తుళ్లూరు సీఐ ఆనంద బాబు తెలిపారు.ఫిర్యాది పేర్కొన్న సంఘటన శాసనసభ లోపల జరిగి నందున ఫిర్యాదును పరిశీలన,ఆదేశాల నిమిత్తం శాసన సభ కార్యదర్శి కార్యాలయంకు పంపడం జరిగిందని చెప్పారు.శాసన సభ కార్యదర్శి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు చట్ట పరిధిలో తాము విధులు నిర్వర్తించడం జరుతుందని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు

'వెలిగొండ'పై 29న ఒంగోలులో సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సాగు నీటి ప్రాజెక్టుల పురోగతి, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుపై ఈనెల 29న బుధవారం ఉదయం 10 గంటలకు ఎపి అభివృద్ధి అధ్యయన కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్ లో సదస్సు నిర్వహిస్తున్నట్లు శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. స్థానిక జనచైతన్య వేదిక కార్యాలయంలో మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర బడ్జెట్లో కేవలం 5శాతం నిధులను మాత్రమే నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయించారన్నారు.వెలిగొండ ప్రాజెక్టు కోసం రూ.100 కోట్ల ఇవ్వడం అన్యాయం అన్నారు. 2004 నుండి 2014 వరకు రాష్ట్ర బడ్జెట్లలో 15శాతం నిధులు కేటాయించగా ఇటీవల గణనీయంగా తగ్గించారని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ఆవశ్యకతను వివరించేందుకు ఈనెల 29న జరిగే సదస్సులో కాంగ్రెస్ పార్టీ మీడియా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి, శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు రావు, తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నే పల్లి లక్ష్మీనారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ప్రసంగిస్తారని వారు తెలిపారు.



పారిశుధ్య కార్మికుడిని అభినందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, తదితరులు

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

ప్రజాశక్తి-గుంటూరు

ఐటిసి బంగారు భవిష్యత్, డిపిఆర్‌సి ఆధ్వర్యంలో గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వాలంటీర్లకు, క్రాప్‌మిత్రలకు మంగళవారం జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అవార్డులు ప్రదానం చేశారు. జెడ్పీ సమావేశమందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడతూ ఇదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని, పూర్తిస్థాయి ఓడిఎఫ్ గ్రామాలుగా అభివృద్ధి చేయాలని కోరారు.కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ జె.మోహనరావు, డిపిఒ కేశవరెడ్డి, ఐటిసి ఎంఎస్‌కె నుండి కె.గౌరీనాయుడు, కె.సురేష్, సిహెచ్.పార్థసారధి, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కవి ఆళ్ల నాగేశ్వరరావుకు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ల నాగేశ్వరరావు ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడకు చెందిన నవ్యాంధ్ర రచయితల సంఘం, మల్లె తీగ సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఠాగూర్ గ్రంధాలయంలో మంగళవారం వివిద రంగాల్లో ఎంపిక చేసిన వారికి ఉగాది పురస్కారాలను అందించారు. మల్లెతీగ సాహిత్య మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీ, గజల్ శ్రీనివాస్, ప్రముఖ సాహితీ వేత్త బండికళ్ళ జమదగ్ని చేతుల మీదుగా నాగేశ్వరరావు పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు భాష వెలుగుకు తనవంతు కృషి చేస్తానని నాగేశ్వరరావు ఈ సందర్భంగా వెల్లడించారు. పురస్కారం దక్కించుకున్న నాగేశ్వరరావును పలువురు సాహితీవేత్తలు, పట్టణ ప్రముఖులు అభినందించారు.


పురస్కారం అందుకుంటున్న నాగేశ్వరరావు



ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్

తాగునీటి ప్రాముఖ్యతను గుర్తించాలి

నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు

తాగు నీటి ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు అన్నారు. మార్చి 21న ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ గ్రీన్ కోర్, అండర్ గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటు, యన్.యస్.యస్ సంయుక్త ఆధ్వర్యంలో నాజ్‌సెంటర్ లోని యల్.యల్.ఆర్ రిజర్వాయర్ నుండి హెచ్.యల్.ఆర్ రిజర్వాయర్ వరకు నిర్వహించిన మంచినీటిపై అవగాహన ర్యాలీని అధికారులతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు తాగు నీటిని వృధా కానివ్వకూడదని, ప్రపంచంలోని సమస్త జీవకోటికి నీరు ప్రాణాధారమన్నారు. రానున్న వేసవిలో పక్షులకు, జంతువులకు వేసవిలో నీటి వనరులు అందుబాటులో ఉంచాలని తెలియచేశారు. జిఎంసి పరిధిలో కూడా తాగు నీటి వృధాను అరికట్టటానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటు డి.డి వందనం, యన్.యస్.యస్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ రవిశంకర్‌రెడ్డి, గాయత్రీ, సంతోష్ కుమారి, విజయలక్ష్మి, డాక్టర్ జె.వి.సుదీర్‌కుమార్, ఈ.ఈ సుందర రామిరెడ్డి, నేషనల్ గ్రీన్‌కోర్ జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులు కేటాయించాలి

మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు



గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగింపునకు సంబంధించి భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. మంగళవారం బ్రాడీపేట సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ రెండు జిల్లాల్లో కలిపి భూసేకరణకు రూ.113 కోట్లు అవసరమని, కానీ తాజా బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. ఈనేపథ్యంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబును కలిసి నిధులు కేటాయించాలని కోరామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి, సిఎం దృష్టికి తీసుకెళతానని చెప్పారన్నారు. గత 50 ఏళ్ల నుండి ఈ ప్రాంత రైతులు పార్టీలకు అతీతంగా ఛానల్ పొడిగింపునకు ఉద్యమం చేస్తున్నారన్నారు. అనేక పోరాటల ఫలితంగా ఎట్టకేలకు గుంటూరు జిల్లా కలెక్టర్ జిల్లాలోని నాలుగు మండలాల పరిధిలో విస్తరణకు అవసరమైన భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేశారని, బాపట్ల జిల్లా కలెక్టర్ ఆ జిల్లాలోని ఒక మండలానికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయటానికి సుముఖత వ్యక్తం చేశారన్నారు. కావున ప్రభుత్వం స్పందించి భూసేకరణకు నిధులు విడుదల చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యాదర్శి పాశం రామారావు మాట్లాడుతు గుంటూరు ఛానల్ గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం వల్ల గుంటూరు, బాపట్ల జిల్లాలలో 5 మండలాల్లో 80వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు సదుపాయం ఏర్పడుతుందన్నారు. వర్షాధారంపై ఆధారపడ్డ ఈ ప్రాంతంలో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందన్నారు. సుధీర్ఘ కాలం నుండి వివిధ రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయపార్టీలు ఈ సమస్యపై ఆందోళణ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నల్లమడ రైతు సంఘం నాయకులు ఎన్.ఆచారి, సిపిఎం జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, పెదనందిపాడు మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శివరావు, బాపట్ల జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బి.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నైట్ వాచ్‌మెన్ల నియామకం అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు

జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నైట్ వాచ్‌మెన్ల నియామకానికి కృషి చేసిన గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినాను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మురుగుడు హనుమంతరావు తదితరులు మంగళవారం సన్మానించారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ పాఠశాలలను సందర్శించినప్పుడు అక్కడ విలువైన వస్తువులు, రికార్డులు మాయం కావటం, నాడు-నేడు ద్వారా పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించినా నైట్ వాచ్‌మెన్లు లేకపోవటంతో అవి దొంగతనానికి గురవుతున్నాయని గుర్తించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు. హెనీక్రిస్టినా చొరవతోనే సిఎం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5388 ఉన్నత పాఠశాలల్లో వాచ్‌మెన్ల నియామకానికి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు జె.పూర్ణచంద్రారెడ్డి, జెడ్పీ యూనిట్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూచిపూడి మోహనరావు తదితరులు జెడ్పీ సమావేశ మందిరంలో కత్తెర హెనీక్రిస్టినాకు పూలబొకే అందచేసి, శాలువాతో సన్మానించారు.


జెడ్పీ ఛైర్‌పర్సన్‌ను అభినందిస్తున్న కలెక్టర్, కెఎస్ లక్ష్మణరావు తదితరులు

అంతర్జాతీయ సదస్సులో ఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

'బెస్ట్ కామెంటేటర్స్'గా ఐఎంయుఎన్ ప్రశంసలు

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్



వియత్నాం దేశంలోని బ్రిటీష్ యూనివర్సిటీలో మార్చి 11 నుంచి 14 వరకూ ఇంటర్నేషనల్ మోడల్ యునైటెడ్ నేషన్స్ (ఐఎంయూఎన్) నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. సమకాలీన సామాజిక అంశాలపై వివరణాత్మకమైన డ్రాఫ్ట్ కాపీలను తయారు చేసి నిర్వాహకులకు అబ్బురపరిచారు. అంతేకాకుండా వివిధ దేశాల నుంచి హాజరైన పలు యూనివర్సిటీల విద్యార్థులతో కలిసి బృంద చర్చల్లో పాల్గొని తమ సత్తా చాటారు. బీఎస్సీ కంప్యూటర్స్ విద్యనభ్యసిస్తోన్న దుర్గాప్రవీణ్, ఇంజనీరింగ్ విద్యార్థులు వేణుగోపాల్, సాత్విక్ సుహాస్లు బెస్ట్ కామెంటేటర్లుగా ఎంపికై ఆంతర్జాతీయ వేదికపై భారత్ గొప్పదనాన్ని చాటి చెప్పారు.బ్రిటీష్ యూనివర్సిటీలో యునిసెఫ్, యూఎన్వో, యూఎన్ ఉమెన్ల సహకారంతో ఐఎంయూఎన్ సంస్థ అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో 35 దేశాలకు చెందిన యూనివర్సిటీల విద్యార్థులు పాల్గొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నుంచి దుర్గా ప్రవీణ్, ఇషిత, సహాన, నవ్య, ప్రవీణ్ కుమార్, వేణుగోపాల్, సాత్విక్ సుహాస్, నితీష్, రమీజ్, సాత్విక్ సాయిలు హాజరయ్యారు. వివిధ దేశాల నుంచి హాజరైన మిగతా విద్యార్థులతో కలిసి వీరు కేన్సర్ చికిత్స, మానసిక ఆరోగ్య సమస్యలు, బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలు, వాటి పరిష్కారాలపై వివరాలతో కూడిన నివేదికను సమర్పించారు. వీటిని పరిశీలించిన కమిటీ ఉత్తమ ప్రజెంటేషన్స్ వీటిని పరిగణిస్తూ విద్యార్థులను వేదికపైకి ఆహ్వానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతర్జాతీయ సదస్సులో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ వాణిని వినిపించిన విద్యార్థులను యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ మనోజ్కుమార్ అరోరా, ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ డైరెక్టర్ పసుపులేటి నాగశ్వేత తదితరులు ప్రశంసించారు.

శోభకృత్ ఉగాదికి స్వాగతం! సుస్వాగతం!!

కొంగొత్త అందాలతో
శోభాయమానంగా
తరలి వస్తోంది శోభకృత్
నామ ఉగాది !

వేపపూల వేముని,
చెఱకు తియ్యందనాన్ని
కష్ట-సుఖాల
కలబోతగా ఉగాది
పచ్చడిని
కానుకగా తెచ్చిన నీకు
వందనం! అభివందనం!
స్వచ్ఛమైన సిరిమల్లెల పరిమళాన్ని వెదజల్లాల్సిన
మానవతా విలువలు.. స్వార్థపు పొగచూరి
కమురు కంపు కొడుతున్నాయి!
నేను-నాదన్న స్వార్థం మనుషులను వీడదీయడమే
కాక, చేయిస్తున్నది ఎన్నో అరాచకాలను!!

ఉగాది పచ్చడితో స్వార్థపు వ్యాధిగ్రస్తులకు
స్వస్థత చేకూర్చు!
నీ రాకతో మమత మృగ్యమై, అశాంతికి
ఆలవాలమై
స్వార్థానికి నిలయమైన యీ భువిని
శాంతి ధామంగా మారుస్తావని
ఎన్నో ఆశలతో ఎరుదు చూస్తూ.....



చుండూరు శేషమాంబ,
గుంటూరు.
ఫోన్: 99128 92842